# పత్రికా ప్రకటన

తేది.19.01.2018.

## దాడికి పాల్పడి బ్లేడుతో గాయపర్చిన ఇద్దరు నిందితులు అరెస్ట్

వాంబేకాలనీకి చెందిన బొడ్డు సూరి మరియు ఇతని స్నేహితుడు రామలింగేశ్వర్‌నగర్‌కు చెందిన పెద్ది రాజు అనే వ్యక్తులు ది.8.1.2018న రాత్రి సుమారు 8.45 గంటలకు స్క్యూ బ్రిడ్జి వైపు నుండి రామలింగేశ్వర్‌నగర్ వైపు ఆటోలో వెళుతున్నారు. మార్గ మధ్యలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో ఆటో తగిలిందనే సాకుతో వారిపై దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తుల్లో ది.18.01.2018 కృష్ణలంకకు చెందిన కందికట్ల యస్వంత్ (19) అనే నిందితుడిని మరియు ది.19.01.2018న అదే ప్రాంతానికి చెందిన మక్కల కోటేశ్వరరావు పటమట పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

జరిగిన సంఘటనకు సంబంధించి రోడ్డుపై బాధితులు ప్రయాణిస్తున్న ఆటో తగిలిందనే వంకతో ది.8.1.18న రామలింగేశ్వర్ నగర్ స్క్యూ బ్రిడ్జి వద్ద ఐదుగురు వ్యక్తులు 1) కందికట్ల యస్వంత్, 2) మహంకాళి శ్రీనివాసరావు, 3) మక్కల కోటేశ్వరరావు, 4) గుంజె ఏసుబాబు మరియు 5) పొట్టి సింగారి కోటేశ్వరరావు అనే వ్యక్తులు ఘర్షణపడి బాధితులపై దాడి చేసి బ్లేడుతో విచక్షణా రహితంగా గాయపర్చి పారిపోవడం జరిగింది. ఈ కేసులో ది.13.01.2018న ఇద్దరు నిందితులు మహంకాళి శ్రీనివాసరావు మరియు పొట్టి సింగారి కోటేశ్వరరావులను పటమట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు పంపడం జరిగింది. అలాగే ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు కృష్ణలంకకు చెందిన కందికట్ల యస్వంత్ (19) మరియు అదే ప్రాంతానికి చెందిన మక్కల కోటేశ్వరరావులను అరెస్ట్ చేయడం జరిగింది.

--xx--